కుల వివక్ష నిర్మూలనకే కుల గణన: కొండా సురేఖ




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 313 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- గురువారం 07 నవంబర్ 2024



- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ
- సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే
- విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ వివరాలు 2లో

# హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు



- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వ మైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## గవర్నర్‌తో సిఎం రేవంత్ భేటీ

- కులగణనపై వివరించిన సిఎం







## సిఎం సహాయనిధికి అపెక్స్ బ్యాంకు కోటిన్నర విరాళం

- కొడుకు వివాహానికి ఆహ్వానించిన కాసాని జ్ఞానేశ్వర్

# ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం


- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు



**హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ వివరాలు 2లో

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

- భారీమెజార్టీతో రెండోసారి గెలుపు
- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన
- నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు
- ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు



**న్యూయార్క్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**యావత్ ప్రపంచం ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జయకేతనం ఎగరవేసిన డొనాల్డ్ ట్రంప్.. రెండోసారి అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు.అయితే, గత ఎన్నికల తర్వాత వరుసగా అనేక కేసులను ఎదుర్కొన్న ఆయన.. ఓ కేసులో అరెస్ట య్యారు. న్యాయస్థానం కూడా దోషిగా తేల్చింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడిగా మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ.. తనపై నమోదైన పలు క్రిమినల్, సివిల్ కేసులను ఏవిధంగా ఎదుర్కొంటారనే విషయం చర్చనీయాంశమైంది.హష్ మనీ కేసులో ట్రంప్ దోషిగా తేలగా.. ఈ కేసుకు సంబంధించి న్యూయార్క్‌లోని న్యాయస్థానం 26న శిక్ష ఖరారు చేయాల్సి ఉంది. దేశాధ్యక్షుడిగా ఎన్నికైన తరు ణంలో దీనిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే, ఈ కేసును వాయిదా వేయాలని ట్రంప్ తరఫు న్యాయవాదులు న్యాయ మూర్తిని కోరే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తు న్నారు.వాషింగ్టన్ డీసీ, ఫ్లోరిడాల్లో నమోదైన రెండు క్రిమినల్ కేసులు ట్రంప్ విజయంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, వీటి విచారణను కొంతకాలం వాయిదా వేయగలిగితే.. ఆ తర్వాత స్పెషల్ కౌన్సిల్ జాక్ స్మిత్‌పై వేటు వేయవచ్చని ట్రంప్ వర్గం ఆలోచన. స్మిత్‌ను తొలగించే ఆలోచన ఉందని, తద్వారా తనపై నమోదైన కేసులకు ముగింపు పలకా లని భావిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ కూడా అనేకసార్లు బహిరం గంగానే చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడా నికి మరింత సమయం ఉన్నందున (జనవరి 20).. ఆ లోపు ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయనే విషయం ఆసక్తిగా మారింది.

## చరిత్రలో నిలిచిపోయేదే సమగ్ర కుటుంబ సర్వే: దుద్దిళ్ల శ్రీధర్ బాబు 2లో



# మాజీ సర్పంచ్‌ల సమస్యలు పట్టవా..?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బండి

**హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో సర్పంచ్‌లు తమ సమస్యల పట్ల ఆందోళన చేస్తుంటే పట్టించుకోరా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మ్యానిఫెస్టోను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆయన ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు గత కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై బండి సంజయ్ స్పందిస్తూ కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 73వ, 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం, స్థానిక సంస్థల మూడంచెల వ్యవస్థకు బాధ్యతలు, నిధులు, స్థానిక అభివృద్ధి పనుల నిర్వహణను అప్పగించడం ద్వారా పంచాయతీల గత వైభవంతో పునరుజ్జీవింపబడుతుందని చెప్పినట్లు బండి గుర్తు చేశారు. అందుకు విరుద్ధంగా ఇప్పుడు ఆ హామీలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్‌ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం



# సిఎం సహాయనిధికి అపెక్స్ బ్యాంకు కోటిన్నర విరాళం

### - కొడుకు వివాహానికి ఆహ్వానించిన కాసాని జ్ఞానేశ్వర్



**హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పాలకవర్గం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటిన్నర(రూ.1,51,01,116 ) విరాళం అందించింది. బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను టీజీ కాబ్ పాలవర్గం సభ్యులు కలిశారు. ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. సీఎంను కలిసిన వారిలో ఎం రవీందర్ రావు, వైస్ చైర్మన్ కే. సత్తయ్య, పలువులు డైరెక్టర్లు ఉన్నారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత కాసాని జ్ఞానేశ్వర్ కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు.

# గవర్నర్‌తో సిఎం రేవంత్ భేటీ

### - కులగణనపై వివరించిన సిఎం



**హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు సంబంధించిన వివరాలను గవర్నర్ వర్మకు ఆయన తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచేలా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో సీఎం రేవంత్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీతోపాటు ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. 2025లో చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్‌ను సీఎం కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబాన్ని గుర్తించాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ
### - సర్వే సున్నితంగా బాధ్యతలు నిర్వహించాలి
### - ఇన్చార్జి కమిషనర్ సుష్మ



**పరకాల, నవంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించు సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా స్థానిక పదవ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ హెూదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో వార్డ్ కౌన్సిలర్ బస్సుల లావణ్య-రమేష్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రతి కుటుంబం ఇట్టి సర్వేలో పేరు నమోదు చేసుకోవాలని, సర్వేలో పాల్గొనే ఎన్యుమారేటర్లు, సూపర్వైజర్లు ప్రతి కుటుంబాన్ని గుర్తించి నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన ఈ మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్యుమారేటర్లు సర్వే నిర్వాహంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి అంశంపై కుటుంబ యజమాని ద్వారా సమాచారం సేకరించి, ఫారం లో నమోదు చేయాలని, ఎన్యుమారేటర్ల కు ఎలాంటి సమస్య ఎదురైనా వారి యొక్క సూపర్వైజర్ల ద్వారా సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ఈ సర్వే ను సున్నితంగా జాగ్రత్తగా భాద్యతాయుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు మడికొండ సంపత్, దామెర మొగిలి, పసుల లావణ్య రమేష్, ఏకు రాజు, నాయకులు నల్లెలా అనిల్, బండి సదానందం, మార్క రఘుపతి, మునిసిపల్ ఏఈ రంజిత్, ఆర్ వో రఘు, టిపిఎస్ ఖురేషి, డిప్యూటీ అధికారి శ్రీనివాసులు, మునిసిపల్ ఉద్యోగులు, పదో వార్డు ప్రజలు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గొట్టంగాళ్లకు భయపడేవాడు ఎవడు లేడు. వీళ్ల అక్రమసంబంధం బయటపెడుతాం. అన్ని ఒక్కటే రోజు బయటపెడితే ఇవాళే దీపావళి పండుగ అయిపోతది. ఇంకా రాయదుర్గంలో 84 ఎకరాలు, ఐవీఆర్సీఎల్ కంపెనీ వ్యవహారాలు.. ఒక్కొకటిగా వీళ్ళ బట్టలు అన్ని విప్పి నగ్నంగా నిలబెట్టే బాధ్యత మా పార్టీది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# చరిత్రలో నిలిచిపోయేదే సమగ్ర కుటుంబ సర్వే: దుద్దిళ్ల శ్రీ ధర్ బాబు

**హైదరాబాద్: శంకర్ పల్లి,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చరిత్రలో నిలిచిపోయేదే సమగ్ర కుటుంబ సర్వే అని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని భవానీ నగర్ కాలనీలో పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర కుటుంబ సర్వే) కార్యక్రమం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఈ సర్వే చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతులు, వెనుకబడిన తెగలు, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరిచే ఉద్దేశంతో చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే విధంగా ఈ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. రంగారెడ్డి జిల్లాలో 5384 ఎన్యూమరేషన్ బ్లాక్ లుగా విభజించడం జరిగిందని, ఒక బ్లాక్ లో



150 నుండి 175 గృహాలు ఉంటాయని ఎన్యూమరేటర్ గా వెళ్లే వారు ప్రతి కుటుంబం వద్ద 30 నుంచి 40 నిమిషాలు సమయం కేటాయించి పూర్తి వివరాలను సేకరించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భారతదేశంలో ఇప్పటివరకు ఎప్పుడూ జరగని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ నాయకుడు రాహుల్ గాంధీ సూచనల మేరకు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పూర్తి సమాచారం కోసం ఏర్పాటు చేసిన ఈ సర్వే ను ప్రతి కుటుంబ యజమాని పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని సహకరించాలని ఆయన కోరారు.ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు ఈ సర్వే వల్ల ఎవరి రేషన్ కార్డు తొలగించబడదని, ప్రభుత్వ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగదని ఆయన హామీ ఇచ్చారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ%ా% సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలబెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, సీపీఓ సౌమ్య, డీపీఓ సురేష్ మోహన్, ఆర్డీవో చంద్రకల, డీపీఆర్ఓ వెంకటేశ్వరరావు, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్, వాణి, ప్రకాష్ గుప్తా, రాములు, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేందర్, డివిజన్ అండ్ జిల్లాస్థాయి అధికారులతో పూర్తి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

# తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.

# కుల వివక్ష నిర్మూలనకే కుల గణన: కొండా సురేఖ

**హైదరాబాద్,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సర్వే ద్వారా నష్టపోయిన కులాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయా వర్గాలను ఆదుకునేందుకు పనికి వస్తుందని అన్నారు. కొంతకాలంగా కొన్ని కులాలు తీవ్ర వివక్షకు గురవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో



ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంతో భాజపాకు ఏం పని అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి

• వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని గుంటూరుపల్లె, నాగారం గ్రామాల్లో పెగడపల్లి పాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో అవక తవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. అలాగే రైతులకు ఎవరు ఇబ్బంది కలిగించిన నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్య చెప్తే తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ శాల అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్నరకం ధాన్యం బోనస్ విషయంలో ఆపోహలొద్దు

• హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** సన్న రకం ధాన్యానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ విషయంలో ఎలాంటి అపోహలొద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద డిఆర్డిఏ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. వరి కోతలు, ధాన్యం గురించి స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఆరబోసిన ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం గురించిన వివరాలతో పాటు సుమారుగా ఎంత ధాన్యం రానుందనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సన్న దొడ్డు రకం దాన్యం ఎంత మేరకు వచ్చిందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వాతావరణ వివరాలను రైతులకు తెలియజేస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసు కున్నారు. రైతులు సన్న రకం ధాన్యం బోనస్ అంశాన్ని గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా దానిపై కలెక్టర్ వివరణ ఇచ్చారు. అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎక్కువ శాతం సన్న రకం దాన్యం వస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తెలిపారు . ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన అనంతరం దాన్యాన్ని వెంటనే తరలించేందుకు మిల్లుల ట్యాగింగ్ తో పాటు గోదాంల ట్యాగింగ్ కూడా చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 154 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా వందకు పైగా దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్ద కేంద్రాలలో డ్రయ్యర్లను కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చామని, డ్రయ్యర్ల ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులోకి తీసుకురావడం వలన నిబంధనల మేరకు మాయిశ్చర్ రావడానికి అవకాశం ఉన్నందున ఈసారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ. 500లు ఓపీఎంఎస్ ట్యాబ్ ఎంట్రీ అయిన వెంటనే సంబంధిత రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికి సంబంధించిన బోనస్ విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు పోవద్దన్నారు. హనుమకొండ జిల్లాలో కమలాపూర్, ఎల్కతుర్తి, ధర్మసాగర్, వేలేరు మండలాల్లో చాలావరకు వరి కోతలు పూర్తయ్యాయని, ఈ మండలాల నుండే ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వరి కోతలు పూర్తి చేసుకుని ముమ్మరంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ జగత్ సింగ్, వ్యవసాయ, డిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.

# పెద్ద వంగర పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

**తొర్రూర్ ప్రతినిధి,నవంబర్ 6, పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గంలోనిపెద్ద వంగర పాత పోలీస్ స్టేషన్ నుండి మరో ప్రాంతానికి స్థలాన్ని మార్చడం జరిగినది.ఈ సందర్భంగా బుధవారం నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా జిల్లాఎస్పీ ప్రసంగిస్తూపోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు.ఫిర్యాదుదరుల పట్ల మర్యాదపూర్వకము గా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ జగదీష్, పెద్దవంగర ఎస్.ఐ క్రాంతి కిరణ్, తొర్రుర్ ఎస్.ఐ ఉపేందర్, దంతాలపల్లి ఎస్. ఐ రాజు, నర్సింహులపేట ఎస్.ఐ సురేష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం

• ఘనంగా నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభం

• వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య-డాక్టర్ నజీర్



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరంతరం పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యమని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య–డాక్టర్ నజీర్ దంపతులు అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ అశోకా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవచేతన (విశాలాంధ్ర) పుస్తక ప్రదర్శనను ఎంపి డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా విచ్చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సాహించాలని, పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలు, ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితల పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని, ప్రత్యేక తగ్గింపు ధరలతో వీటిని పాఠకులకు అందించడం అభినందనీయమని అన్నారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి కావ్య–డాక్టర్ నజీర్ సూచించారు. నవచేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ.. ఈ పుస్తక ప్రదర్శన సందర్భంగా 10 నుండి 30 శాతం వరకు అన్ని రకాల పుస్తకాలపై ప్రత్యేక తగ్గింపు అందిస్తున్నామని, ఈ ప్రదర్శన ఈ నెలాఖరు వరకూ కొనసాగుతుందని తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, అరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, డాక్టర్ ఎండి. నజీర్, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు,వివిధ సంఘాల నాయకులు నేదునూరి రాజమౌళి, దొమ్మాటి ప్రవీణ్, దండు మోహన్, ఏ. మురళి, ఎండి.ఉస్మాన్ పాషా, తాండూరి గోపి, సంపతి ప్రభాకర్, ఎం.సాంబయ్య, విద్యాలయ హైస్కూల్ ప్రిన్సిపాల్ గోపి, బి. ఇంద్రారెడ్డి, నవచేతన సిబ్బంది రమేష్, సూర్య, రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో అమలుకు శ్రీకారం

• ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన కులగణన

• నిజాయితీగా వివరాలు ఇవ్వండి ప్రభుత్వానికి సహకరించండి

• మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్



**నర్సంపేట ప్రతినిధి,06 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో బీసీ కుల గణన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందని బీసీ, కుల గణన నిర్వహించి ఆయా కులాలకు సరిపడే విధంగా నిధులు కేటాయించాలనీ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఈ రోజు నుండి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని,ప్రజలు నిజాయితీగా వారి వారి వివరాలను సర్వే కోసం వచ్చే అధికారులకు తెలియజేయాలని ఇందులో ఏ రాజకీయ జోక్యం లేదని ప్రజలు అధికారులకు సహకరించడం ద్వారా సర్వే సకాలంలో పూర్తి కావడంతో పాటు ప్రజలకు మేలు జరుగుతుందని పథకాల అమలుకు ప్రభుత్వానికి సులభతరం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి సంధ్యారాణి, సర్వే అధికారి అర్పి కక్కర్ల దేవమని ఇంటి యజమాని వార్డ్ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, భారతి పాల్గొన్నారు.

# తొర్రూర్ పోస్ట్ ఆఫీస్‌పై అధికారులకు పట్టింపు ఎక్కడ?.

• వారం రోజులుగా మూగబోయిన రిజిస్టర్ పోస్టులు

• అత్యవసరమైతే దంతాల పెల్లికి వెళ్లాలని పోస్టల్ వారి సూచనలు

• ప్రజలకు నమ్మకమైన కార్యాలయం పోస్ట్ ఆఫీస్





**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మూగ పోయి వారం రోజులైనా పట్టించుకున్న నాదుడే కరువయ్యారు. పోస్ట్ ఆఫీస్ లో రిజిస్టర్ పోస్టులు, స్పీడ్ పోస్ట్ లు చేసుకునే వారు వారం రోజుల నుండి పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నామని అంటున్నారు. ఈ విషయంలోని మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ లో రిజిస్టర్ పోస్టు విషయంలో అక్కడ అందుబాటులో ఉన్న సిబ్బందిని పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు వివరణ కోరగా ఆన్లైన్ సిస్టం పనిచేయటం లేదని అత్యవసరమైతే దంతాల పెల్లి పోస్ట్ ఆఫీస్ కి వెళ్లాల్సిందిగా వారు తెలుపుతున్నారు. కొందరు మహిళలు కూడా పార్సిల్ బాక్స్ లతో తిరుగుతున్నామని త్వరగా సమస్య పరిష్కరించే విధంగా చూడాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి త్వరగా పరిష్కారం అయ్యే మార్గాన్ని చూడాలని కోరుతున్నారు.

## నిట్‌లో ఈ నెల 30న 'కాన్వకేషన్"



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎన్ఐటి 22వ కాన్వకేషన్ ను ఈ నెల 30 న ఉంటుందని నిట్ పి ఆర్ ఓ డా. రాహుల్ ఒక ప్రకటన లో తెలిపారు. కాన్వకేషన్‌కు రక్షణ శాఖ ఆర్ అండ్ డి కార్యదర్శి, డి ఆర్ డి ఓ (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, గ్రాడ్యుయేండ్‌లకు కాన్వొకేషన్ లెక్చర్ అందిస్తారని తెలిపారు. 1989లో డి ఆర్ డి ఓ లో చేరి, గత 25 సంవత్సరాలుగా, డా. కామత్ వివిధ రక్షణ అనువర్తనాలకు మార్గం సుగమం చేశారని, అధునాతన పదార్థాలలో మైక్రోస్ట్రక్చర్–మెకానికల్ ప్రాపర్టీ కోరిలేషన్‌ల ప్రాంతంలో గణనీయమైన కృషి చేశారని, కాన్వకేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు, పట్టభద్రులు ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్ ద్వారా పట్టభద్రుల కాన్వకేషన్ కోసం నమోదు చేసుకోవచ్చని, పట్టభద్రులకు, వారి తల్లిదండ్రులకు వసతి కల్పించడానికి ఇన్‌స్టిట్యూట్ అవసరమైన ఏర్పాట్లు చేస్తోందని అకడమిక్ డీన్ ప్రొఫెసర్ ఎ. శరత్ బాబు పేర్కొన్నారు.

## సైబర్ జాగృతి దినోత్సవ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం




**కరీంనగర్ టౌన్, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ భగత్ నగర్‌లోని బృందావన్ గార్డెన్ లో సైబర్ జాగృతి దినోత్సవ సందర్భంగా బుధవారం సిటిజెన్ రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఏసీపీ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు, అపరిచితులఫోన్‌కాల్స్,మెసేజ్లకుఎవరుస్పందించకూడదని సూచించారు.

## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ...



**వేములవాడ, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షులు చెప్యాల గణేష్ సోదరి వివాహం బుధవారం చందుర్తి మండలం సనుగుల గోవిందరాజుల ఆలయంలో జరగగా ఈ వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట చందుర్తి,రుద్రంగి మండలాల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, తిరుపతి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ జలగం కిషన్ రావు, సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజు, రమేష్ రావు, మాడిశెట్టి ఆనందం, దయ్యాల కమలాకర్, కంటే రెడ్డి, సనుగుల మాజీ సర్పంచ్ కరుణాకర్ ఉన్నారు.

## సైబర్ క్రైం నేరాలపై అవగాహన: ఎస్ఐ తిరుపతి

**బయ్యారం, నవంబర్ 06(పి సి డబ్ల్యూ న్యూస్):**మండల ప్రజలు గుర్తింపు లేని ఫోన్ నెంబర్ లతో సైబర్ క్రైం నేరగాళ్లు ఫోన్ చేసి మన అకౌంట్ లోని డబ్బులు ఖాళీ చేస్తారని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ తిరుపతి అన్నారు.బయ్యారం మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో సైబర్ క్రైం, వాట్సప్ లింకులపై స్థానికులకు అవగహన కల్పించారు.న్యూడ్ వీడియో లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు.మొబైల్ కు అధికారులమంటూ డబ్బులు ఇవ్వాలని సైబర్ నేరస్థులు డిమాండ్ చేస్తారని అలాంటి వారి వలలో పడకుండా ముందు జాగ్రత్త వహించాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బందీ ఖాజా,సతీష్,విజయ్ తదితరులు ఉన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా తుమ్మనపల్లి...



**తిమ్మాపూర్, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పంపు ఆపరేటర్ గా పనిచేస్తున్న ఎలగందుల భూమయ్య గత కొంతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఆసుపత్రిలో వైద్యం చేసుకోలేక ఇంట్లోనే వెంటిలేటర్ ద్వారా ఆక్సిజన్ తీసుకుంటున్నాడు, దీన స్థితిలో ఉన్న వారి పరిస్థితి చూసిన నేదునూర్ గ్రామనికి చెందిన తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెడ్డి గాని రాజు వెంటనే ఈ సమాచారన్ని నుస్తులాపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు కి తెలపడంతో వెంటనే స్పందించి బుధవారం అ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి, చలించిపోయి వెంటనే 5,వేల రూపాయలు ఆర్థికసాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరికొండ లక్ష్మణ్ రావు, రెడ్డి గాని మొగిలి, నీలం జగన్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, నవంబర్ 6(పిసిడబ్ల్యూన్యూస్ ):** జగిత్యాల పట్టణం లోని 44వ వార్డు లో 10 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకుభూమిపూజచేసినఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్..అనంతరం నిత్య జనగణమన కార్యక్రమం లో భాగంగా జాతీయ గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి, AE చరన్,వంజారి సంఘం అధ్యక్షులు అంజనేయులు,నాయకులుదాసు,రాము,శంకర్,గోపి,రాములు,కౌన్సిలర్ లు, నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట ప్రతినిధి,06 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి కోమండ్ల గోపాల్ రెడ్డి తల్లి కోమాండ్ల కట్టమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి.మరియు మాజీ వైస్ చైర్మన్, సంగెం జెడ్పిటిసి, వర్ధన్నపేట జెడ్పీటీసీ, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్,లు గ్రామ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## "గంగా జల-అశోక్"వివాహా మహోత్సవంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నేతలు

**వేములవాడ, నవంబర్ 06 (పిసిడబ్ల్యు న్యూస్):** వేములవాడలోని చందుర్తి మండలం సనుగుల గోవిందరాజుల స్వామి వారి ఆలయ ఆవరణలో జరిగిన రుద్రంగి మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు చెప్యాల గణేష్ సోదరి "గంగా జల- అశోక్" వివాహా మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, మాజీ ఉప సర్పంచ్ బొడిగె అనిల్, విజయ్ యాదవ్,రాజ్ కుమార్, విశాల్,శ్యాం,గణేష్ తదితరులు.



## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి..!

● కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్



**కురవి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం కందికోండ కందగిరి లక్ష్మి నరసింహా స్వామీ జాతర ఈ నెల 15 న జరగనున్నందున జాతర ఏర్పాట్ల పనులను అధికారులతో కలిసి పరిశీలించారు కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అదేశాల మేరకు పరిశీలించడం జరుగుతుందని కందికోండ జాతర లో భక్తులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా చూడాలని అధికారులను కోరారు.గుట్టకు వెళ్ళే రహదారి వెంట దుమ్ము లేవకుండా జాతర రోజు ట్యాంకర్ల తో నీటిని రోడ్డు పై కొట్టాలని కోరారు.అదే విధంగా భక్తుల సౌకర్యార్థం 2 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్.పంచాయత్ రాజ్ ఎఇ శ్రీనివాస్.ఐటిడిఎ ఎఇ.కందికోండ పంచాయతీ కార్యదర్శి మద్దెల నరేష్ గౌడ్ సీరోలు మండల నాయకులు మలిశెట్టి వేణు.కురవి మండల యూత్ నాయకులు దయ్యాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలు ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి...

● డా.నిషాంత్ వెల్లడి



**కురవి,నవంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** కురవి మండల కేంద్రంలో ఎం.ఈ.ఓ కార్యాలయంలో ఫిజియోథెరపీ క్యాంపు లో దివ్యాంగులు విద్యార్థి,విద్యార్థినీ పిల్లలు ఎక్కువగా హాజరు కావడం జరిగింది.వారికి పండ్లు,బిస్కెట్లు పిల్లలకు అందించారు.అనంతరం (0 నుండి 18సం) వున్న పిల్లలు ఈ క్యాప్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి బుధవారం క్యాంపు నిర్వహించబడుతుందని,పిల్లలు సద్వినియోగ పరుచుకోవాలని డా.నిషాంత్ తెలిపినారు.కాళ్ళు,చేతులు వంకర గా ఉన్న పేషెంట్ల కు (ఆర్థోపెడిక్ ,సెరిబ్రెల్ పాల్సి) ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని అన్నారు.వారిపట్ల తగు జాగ్రత్తలు పాటించాలని పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నిషాంత్ తో పాటు ఐఇఆర్ పి లు వీరేందర్,మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి, ఎమ్మెల్యే



**తిమ్మాపూర్, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కొనుగోళ్లు జరుపుతున్న తీరును వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో మోసా లకు తావుండకూడదన్నారు. తాలు, తరుగు పేరుతో కోతలు విధించడం తగదన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు.కొనుగోళ్లను సజావుగా నిర్వహిం చాల న్నారు. కొనుగోళ్ల విషయంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతులకు అసౌకర్యం కలిగిం చకుండా చూడాలన్నారు. రేపు కూడా కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

## ఆర్టీసీ అద్దె బస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

● వివాహాది శుభకార్యాలకు,విహారయాత్రలకు అతి సులభమైన ధరలతో ఆర్టీసీ బస్సులు మన ఇంటి ముందుకే వస్తున్నాయి ● ఆర్టీసీ మనందరి సంస్థ,ఆదాయం పెరిగేలా చూద్దాం,కేరింతలతో విహారయాత్రలు చేద్దాం



**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ అంటే ఒకనాటి ఎర్ర బస్సులు కావు. రహదారుల వెంట గుంతలు చూద్దామన్న కనబడే స్థితిలో లేవు. పూర్వకాలంలో అద్దె బస్సు కావాలనుకునేవారు పైరవీలు చేసుకుని అడ్వాన్స్ గా కొంత సొమ్మును ఆర్టీసీ డిపోలో చెల్లించి తే తప్ప అద్దె బస్సులు దొరికేవి కావు. నాటి కాలం పోయింది. మనందరికీ తెలియని కొన్ని విషయాలు చూద్దాం. పాత రోజుల్లో తొర్రూర్ నుండి హైదరాబాద్ వెళ్లాలని అనుకుంటే దొరికే ఒకటి రెండు బస్సులలో సుమారు ఐదు గంటల ప్రయాణం చేయాల్సి ఉండేది. నేటి రోజుల్లో తొరూరు, తిరుమలగిరి, మోత్కూరు,రాయగిరి, ఉప్పల్ రింగ్ రోడ్ మూడు గంటల్లో హ్యాపీ జర్నీ చేస్తున్నారు. తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి ఉదయం 3:30 గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు హైదరాబాద్ ప్రయాణం చేసేవిధంగా ఏర్పాట్లు చేసి ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. హనుమకొండ నుండి ఖమ్మం వరకు వెళ్లాలనుకునేవారు నాలుగు ఎర్ర బస్సులు తిరిగేవి ఒకప్పుడు కానీ ఇప్పుడు మీరు గమనించారా పల్లె వెలుగు మొదలు రాజధాని, లహరి, బస్సులు కూడా తొర్రూర్ మార్గం ద్వారా ఇతర ఇతర రాష్ట్రాలకు వెళుతున్నాయి. మన రహదారులు ఎంత అభివృద్ధి అయ్యాయో గమనించండి. టి జి ఎస్ ఆర్ టి సి తొర్రూర్ డిపో నుండి వివాహాది శుభకార్యములకు ఆర్టీసీ బస్సులు అతి తక్కువ ఖర్చుతో మీ ఇంటి ముందుకు కానీ మీరు కోరుకున్న ప్రదేశాన్ని కానీ బస్సులను పంపనున్నట్లు ఆర్టిసి డి ఎం పద్మావతి ఈ సదవకాశాన్ని సద్వినియోగం .




## మండల రెవిన్యూ తాసిల్దార్ కార్యాలయం ద్వారా ముస్లిం వర్గాలలో ఉన్న బిసి ఈ గ్రూప్లో లో ఉన్న వర్గాలకు చెందిన వారికి బీసీఈ సర్టిఫికెట్ వెంటనే జారీ చేయండి

● కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మజీద్ ఈద్గా అండ్ కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మండల తాసిల్దార్ లకు విజ్ఞప్తి



**కరీంనగర్ జిల్లా, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుధవారం రోజు కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మజీద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంతట అన్ని మండలాల రెవిన్యూ తాసిల్దార్ లు గత సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ముస్లిం వర్గాలలో ఉన్న కొంతమంది వ్యక్తులకు బిసి సర్టిఫికెట్ జారీ చేయాలని అప్పటి సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదేశాలు జారీ అయినాయి ముస్లింలకు బిసి గ్రూపులో ఉన్న వారికి విద్య మరియు ఉద్యోగాలను నాలుగు శాతం రిజర్వేషన్లు అమలుపరిచినారు అప్పటినుండి ఇప్పటివరకు ముస్లిం వర్గాలలో ఉన్న కొంతమంది (బిసి ఈ) గ్రూప్ లో ఉన్న వారి అందరికీ బిసి ఈ సర్టిఫికెట్ అప్పటినుండి ఇప్పటివరకు బిసి ఈ సర్టిఫికేట్ పొంది విద్యాలో నాలుగు శాతం ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్లు పొందుతున్నారు కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా తెలంగాణ రాష్ట్రం అంతట బీసీఈ సర్టిఫికెట్లు అన్ని రెవెన్యూ మండలాల కార్యాలయాల ద్వారా పొందుతున్నారు కానీ కొన్ని మండలాలలో కొన్ని ఇబ్బందులు ముస్లిం విద్యార్థులు ఎదుర్కొంటున్నారు కనుక దయచేసి స్థానిక రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు తాసిల్దార్ తప్పకుండా బిసి ఈ(%దీజ జు%) సర్టిఫికెట్ కొరకు ముస్లిం వర్గాలలో ఉన్న విద్యార్థులు విద్యార్థినీలు నిరుద్యోగులు ఎవరైనా బిసి సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు సమర్పించుకున్నప్పుడు స్థానిక మజీద్ కమిటీ అధ్యక్షులు సంతకముతో పాటు ఆ మజీద్ కు సంబంధించిన స్టాంపు వేసి ఉన్నప్పుడు రెవెన్యూ ఆర్ ఐ ఆ యొక్క దరఖాస్తును వెరిఫై చేసి వెంటనే స్థానిక తహసీల్ కార్యాలయంలో సమర్పించినట్లయితే బీసీఈ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థికి స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం ద్వారా బిసి ఈ సర్టిఫికెట్ పొందే అవకాశం అభ్యర్థికి ఉంటుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రుస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా తెలియజేశారు కనుక ఎవరైనా అభ్యర్థి బీసీఈ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు సమర్పించుకున్న వెంటనే ఆ అభ్యర్థికి బిసి ఈ సర్టిఫికెట్ పొందే అవకాశం స్థానిక మండల తాసిల్దార్ సర్టిఫికెట్ ఇవ్వడానికి సహకరించాలని అన్ని మండల రెవెన్యూ తాసిల్దారులకు ఆర్ఐ లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

## కాశిపేటలోని లంబాడి తండ కే గ్రామంలో సేవాలాల్ సేన గ్రామ కమిటీ ఎన్నిక..



**కాసిపేట ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని లంబాడి తండా కే గ్రామంలో సేవాలాల్ సేన గ్రామ కమిటీ ఎన్నిక బుధవారం నిర్వహించారు. అధ్యక్షులు గుగ్లోత్ మల్లేష్ నాయక్ అధ్యక్షతన గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధిలు గా సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజిమెరా తిరుపతి నాయక్,సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధక్షులు జాదవ్ గజనంద్ నాయక్ , పాల్గొని గ్రామ కమిటి ని ఎన్నుకోవడం జరిగింది. సేవాలాల్ సేన గ్రామ కమిటీ అధ్యక్షులు గా భాదవత్ రాజు నాయక్ , గ్రామ ప్రధాన కార్యదర్శి గా భూక్యా శ్రీనివాస్ నాయక్ , కార్యనిర్వాహక అధ్యక్షుడు బోడ భీమా నాయక్ , ఉపాధ్యక్షులుగా అజ్మీర రమేష్ నాయక్ ,, బాధావత్ నాగేష్ నాయక్ ,గౌరవ అధ్యక్షులు భూక్యా హరిచంద్ నాయక్ ,భూక్యా రమేష్ నాయక్ లక్ష్మణ్ నాయక్ మరియి కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయక్ గణిరం నాయక్. జైపాల్ నాయక్ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## గత బిఆర్ఎస్ అవినీతి పరిపాలన ఫలితాన్ని నేడు ప్రజలు అనుభవిస్తున్నారు

● దొంతి గోపి 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ● గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అవినీతి పాలనపై, 10 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా... ● కొర్వి అరుణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ఎస్.సీ సెల్ అధ్యక్షులు





**కరీంనగర్, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్న కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్లా హరి శంకర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నగరంలో అంధకారం నెలకొందని వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము.దాదాపు (350) కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చు చేసి సబర్మతి తీరని తలపించేలా నిర్మాణం చేపడుతున్నామని చెప్పి అసంపూర్తి పనులతో నాణ్యత లేని పనులతోపై మెరుగులు దిద్ది తీగల వంతెన నిర్మించి ఎన్నికల ముందు ఓట్ల కోసం ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేయడం వల్ల నేడు తీగల వంతన పై కానీ నగరంలో కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన కూడల నిర్మాణాల వద్ద గాని లైటింగ్ సదుపాయము ఫౌంటెన్ల పనితనం లో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతి కళ్ళకు కనపడుతుంది, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న సందర్భంలో కరీంనగర్ ప్రజలను మరొకసారి తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానే గత ప్రభుత్వం చేసిన అవినీతి బురదను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటగట్టాలని టిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగర పాలక సంస్థ పాలకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక కార్పొరేటర్ నియోజకవర్గంలో ఒక ఎమ్మెల్యే ఎంపీ కూడా లేని పరిస్థితిలో కమిషన్లు దండుకోవడానికి అభివృద్ధి పేరుతో పూర్తిగా తమ ఇష్టానుసారంగా పరిపాలన చేపట్టినారు. నగరపాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి పనులలో అవినీతి జరుగుతుందని, విజిలెన్స్ విచారణ జరిపించాలని స్వయంగా మీరే కోరిన విషయాన్ని చల్ల హరి శంకర్ కి గుర్తు చేస్తున్నాం. మంచి జరిగితే గత ప్రభుత్వ ఫలితమని చెడు జరిగితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని ప్రచారం చేసుకోవడం బిఆర్ఎస్ నేతలకే చెల్లుతుంది. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అంధకారంలోకి నెట్టింది కేసీఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నిస్తున్నాం.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై మీ పార్టీ నేతలు చేసిన ఆరోపణలపై వాస్తవాలు ప్రజలకు చెప్పిన తర్వాతే కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే సాహసం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.

# మండలంలో ప్రారంభమైన కుల, ఆర్థిక ,సామాజిక సర్వే...

**● ఆర్థిక, కుటుంబ వ్యవహారాల పై ప్రజలు అయోమయం... ● ఏం చెప్తే ఏమవుతుందో అనే భయాందోళనలో ప్రజలకు నివృత్తి ఎలా?**

**● సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి: ఎంపిడిఓ విజయ లక్ష్మి**



**బయ్యారం, నవంబర్ 6(పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కులాల గణన మరియు కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి సామాజిక స్థితి పై రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సమగ్ర కుల, ఆర్థిక, సామాజిక సర్వే బయ్యారం మండలంలో బుధవారం ప్రారంభించినట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.మండల పరిధిలో కొత్తపేట,బయ్యారం మండల కేంద్రంలో సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలంతా సర్వే అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. అందరికీ న్యాయం చేయడం కోసమే సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలను,అపోహలను స్థానికులు నమ్మొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ శాఖలు అనుబంధ సర్వే బృందం ప్రజలలో ఉన్న అభద్రతాభావం పై మొదట సమీక్షలు జరిపి ఉంటే కొంతమేర ఉపశమనం ఉండేదని విజ్ఞానవంతులు, మేధావి బృందం తెలిపారు. అకస్మాత్తుగా నేడు ప్రారంభమైన ఈ సర్వేలో ప్రజలు అధికారులు అడిగిన లేదా పాలక ప్రభుత్వం జారీచేసిన ప్రశ్నలను ఏ విధంగా పూరించాలి అనే ప్రశ్న దగ్గర సమస్యలు ఉత్తమవుతున్నాయి. వచ్చిన సర్వే బృందానికి ఏది చెప్తే ఏమవుతుందో అనే భయాందోళనలు ప్రజలలో నిక్షిప్తమై ఉన్నాయి.. ఉదాహరణకు ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం ప్రస్తుతం నివాసం ఉండే గృహం అద్దెది అయినప్పుడు లేదా కుటుంబ యజమాని వారసత్వం అయ్యి ఉన్నప్పుడు వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఏమి చెప్పాలో అర్థం కాని స్థితి ఉత్పన్నమవుతుంది. ఆధార్ ఆధారంగా మొదట్లో ఒక ఇంట్లో ఉండి ఆ ఇంటి నెంబర్ తో రెసిడెన్షియల్ సర్టిఫికెట్ పొంది ఉన్న వ్యక్తి అదే వ్యక్తి లేదా వ్యక్తులు అదే గ్రామంలో మరొక ఇంట్లో అద్దెకు ఉన్నప్పుడు లేదా ఒక యజమాని తన వారసుల కుటుంబాలు విభజనకు గురైనప్పుడు అంతకు ముందు ఉన్న ఉమ్మడి కుటుంబంలో ఉన్నట్లు సమాధానం చెప్పాలా?? లేదా ఆధార్ కార్డు తీసుకున్న ఇంటి నెంబర్ తో చెప్పాలో తెలియదు.అదే కుటుంబానికి సంబంధించిన వారసత్వం కలిగి ఉండి ఆ వారసత్వం ద్వారా తనకు పొలం ఉండి, గృహ నిర్మాణానికి గవర్నమెంట్ చెప్పిన దామాషా ప్రకారం అటు ఇటుగా స్థలం ఉండి ఉన్నప్పుడు అదే గ్రామంలో నివసిస్తున్నప్పుడు, తన ఆధార్ కార్డు మాత్రం వేరే ఇంట్లో నివసిస్తున్నట్లు ఉంటే ఏం చెప్పాలో తెలియని స్థితి మండల కేంద్రంలో ప్రజలలో ఒక ప్రశ్నగా మిగిలింది.. ఇదే సర్వే ప్రకారం ఇందిరమ్మ ఇల్లు సర్వే చేస్తే మీకు స్థలం ఉంది మీకు పొలం ఉంది మీకు ఇల్లు రావు అంటే ఆ లబ్ధిని సదరు కుటుంబం కోల్పోయినట్లే కదా అని భిన్న భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈరోజు మండలంలో సర్వే బృందం ఇంటింటికి తిరిగి కుటుంబ యజమాని పేరు నమోదు చేసుకుని డోర్ స్టిక్కర్ పై రాసి అతికించారు.. తదుపరి ఇదే నెల 9వ తారీఖున సర్వే బృందం వచ్చినప్పుడు మిగిలిన ప్రశ్నలకు ఏ సమాధానం చెప్పాలో తెలియక మండల ప్రజలు సతమతమవుతున్నారు. ఒకవేళ ఈరోజు చెప్పిన సమాచారంలో పొరపాట్లు జరిగినప్పుడు సవరించు కోవడానికి అవకాశం ఉందా? లేదా?? అని, ఆధార్ అడ్రస్ లో ఉన్న సమాచారం మేరకు ఇంటి నంబర్లను సర్వే బృందానికి ఇచ్చారని సమాచారం. ఏది ఏమైనా ముందస్తుగా ప్రజలను ఈ విషయంపై చైతన్యవంతం చేసిన తర్వాతనే సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు, పలు రాజకీయ పార్టీలు, విజ్ఞానవంతులు, మేధావి వర్గం తెలిపింది..

# రాబోయే రోజుల్లో వరంగల్ నగరాన్ని చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి

**● వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చెందుతోందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరం చరిత్రలో నిలిచేలా అభివృద్ధి చెందడం ఖాయమని వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య అన్నారు. బుధవారం హనుమకొండ IDOC సమావేశ మందిరములో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు KR నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య ,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా GWMC కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే తో కలసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ..చారిత్రక నేపథ్యం కలిగిన వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మామునూరు ఎయిర్పోర్ట్ కల త్వరలోనే సాకారం కానుందని తెలిపారు. జీఎంఆర్ ఎయిర్పోర్ట్స్ లిమిటెడ్ వరంగల్ విమానాశ్రయం నిర్మాణానికి అంగీకరించిందని, ఈ నిర్మాణానికి మొత్తం 950 ఎకరాల భూమి అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారని, ప్రస్తుతం 696 ఎకరాల భూమి ఏఏఐ పరిధిలో అందుబాటులో ఉందని పేర్కొన్నారు. మరో 253 ఎకరాల భూమి సేకరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఆ పనులు త్వరితగతిన పూర్తి అయితే 3 ఏండ్లలో జిల్లాలో విమాన సర్వీస్ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన ఏడు గ్రామాల మధ్య గుండా నేషనల్ హైవే 163 రోడ్డు నిర్మాణం జరిగిందని దీంతో గ్రామాలు రెండుగా విడిపోవడం జరిగింది. ప్రజలు వివిధ పనుల నిమిత్తం రోడ్డు దాటుతున్న క్రమంలో ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారు. అందుకు సంబంధించి అవసరమైన చోట గ్రామాలకు ఇరువైపులా సర్వీస్ రోడ్డులతో పాటు, గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేదా అండర్ పాస్ లను నిర్మించాలని, హైవేలకు ఆనుకొని ఉన్న గ్రామాలకు సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని నిన్న జరిగిన వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధిలో గౌరవ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా నష్కల్ నుండి వరంగల్ నగరానికి రెండు రైల్వే బైపాస్ లైన్లు, ఒకటి నష్కల్ నుండి చింతపల్లి వరకు మరియు నష్కల్ నుండి హసన్ పర్తి వరకు రైల్వే డిపార్ట్మెంట్ ప్రతిపాదనలు చేయడం జరిగిందని, ఈ రైల్వే లైన్లు ఓఆర్ ఆర్ కు సమీపము గుండా వెళుతున్నాయి. ఓవర్ కారణంగా ఇప్పటికే రైతులు నష్టపోయారని అన్నారు. మరోసారి ఈ రైల్వే లైన్ల కారణంగా రైతులు మరిన్ని భూముల కోల్పోయి వ్యవసాయ రంగం చిన్న భిన్నం కానుందన్నారు. ట్రయాంగిల్ రైల్వే విధానంతో వరంగల్ నగర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, అక్కడి రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అలైన్మెంట్ మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరడం జరిగిందని తెలియజేసారు. ధర్మసాగర్ మండలం, ఎలుకుర్తి వద్ద సైనిక్ స్కూల్ మంజూరు అయినప్పటికీ , ఇంకా సైనిక్ స్కూల్ ప్రారంభం కాలేదని, గతంలో స్వయంగా ఢిల్లీలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని కలిసి సైనిక్ స్కూల్ ప్రస్తుత టి పి టి విధానం కాకుండా పాత పద్ధతిలోనే పనులు ప్రారంభించాలని కోరినట్లు వెల్లడించారు. జిల్లా సమగ్ర అభివృద్ధే తన ధ్యేయమని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధికి కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులకు అన్ని చర్యలు తీసుకోవాలి

**● హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** భద్రకాళి చెరువు పూడికతీత పనులకు అధికారులు సమన్వయంతో అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలో వివిధ అభివృద్ధి, వాటి పురోగతికి సంబంధించిన అంశాలపై రెవెన్యూ, సాగునీటి పారుదల, కుడా, మున్సిపల్, జిల్లా పంచాయతీ, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు లో పూడిక తీత పనులను చేపట్టేందుకు అధికారులు సమన్వయంతో అన్నీ చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసిన అనంతరం పూడికతీత పనులు చేపట్టాలన్నారు. చెరువు నీరు బయటకు తీసేటప్పుడు నగరం నుండి వెళ్తున్న మురుగునీటి కాల్వలలో చెత్తచెదారం, ఇతరత్రా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో కల్వర్టు లు ఉన్నచోట్లా ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని తొలగిస్తే ఎక్కడ ఆగకుండా నీరు సాఫీగా వెళ్తుందన్నారు. నగరంలో 382 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భద్రకాళి చెరువులో పూడికతీత చేయకపోవడం వల్ల నీటి సామర్థ్యం తగ్గిందని, వర్షాకాలంలో బొంది వాగు వరద నీరు భద్రకాళి చెరువులో నిలవ ఉండడంతోపాటుగా భూగర్భ జలాలు పెరిగే విధంగా వెంటనే భద్రకాళి చెరువును పూడిక తీయవలసిందిగా నిర్ణయించ మేరకు నీటిపారుదల శాఖ అధికారులు చెరువులో ఉన్న నీటిని తొలగించుటకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కాపువాడ వద్ద నుండి ప్రతిరోజు 500 క్యూసెక్కుల నీటిని వదిలే విధంగా చర్యలు తీసుకుంటూ కాపువాడ నుండి నాగారం వరకు నాలాల వెంబడి ఉన్న గృహాలకు ఎలాంటి హాని కలుగకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని, బల్దియా, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో అధికారుల ద్వారా బృందాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ.. వరంగల్ నగరం నుండి ఇన్ ఫ్లో ఉందని, హనుమకొండ నగరం నుండి అవుట్ ఫ్లో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో భద్రకాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, పలువురు తహసీల్దార్లు, ఐబీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి





**తిమ్మాపూర్, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ తో కలిసిమానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్ల కొనుగోలు ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోలు జరపాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రైతులతో ముచ్చటించారు.మంత్రి పొన్నం ప్రభాకర్తెలంగాణ వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుంది. మానకొండూరు నియోజకవర్గం లోని రేణిగుంట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించాం.రైతులు చాలా సంతోషంగా ఉన్నారు.ధాన్యం విలువ స్టాక్ ఉండకుండా వెంట వెంటనే మిల్లుకు పంపించేలా చర్యలు తీసుకుంటున్నాం.గన్ని బాగ్స్ కొరత లేకుండా అదనంగా స్టాక్స్ ఏర్పాటు చేశాం.ధాన్యం కొనుగోలులో మీకు ఏమైనా ఇబ్బందులు వస్తే స్థానిక అధికారుల దృష్టికి మా పార్టీ నాయకుల దృష్టికి తీసుకురండి..వడ్ల కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తున్నరైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి జాప్యం చేయవద్దు..ఆన్లైన్ సిస్టమ్ , పెమెంట్ తదితర వాటిపై ఎక్కడ ఆలస్యం చేయకూడదు.రేణిగుంట గ్రామంలో ఉన్న రెండు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులంతా చాలా సంతోషంగా ఉన్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.. మా ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అన్ని ఏర్పాట్లు కల్పిస్తుంది.

## జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మల్లేశం



**జగిత్యాల టౌన్, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్సై గా పూర్తి స్థాయి భాధ్యతలు చేపట్టిన మల్లేశం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన ఓల్డ్ హై స్కూల్ విద్యార్థి



**జగిత్యాల టౌన్, నవంబర్ 6(పిసి డబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులో 8 నుండి జరగబోయే రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ అండర్ 14 బాల బాలికల పోటీలకు ఓల్డ్ హై స్కూల్ జగిత్యాలలో 8వ తరగతి చదువుతున్న టీ అక్షిత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు, అక్షిత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాస్కెట్బాల్ టీంకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఆనందరావు సూర్య ప్రకాష్ శ్రీనివాస్ పద్మ విద్యాదేవి సురేందర్ మల్లికార్జున్ అరుణ సంజీవయ్య సుమలత ప్రముఖ వ్యాపారవేత్త అశోక్ అక్షిత్‌కు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనేందుకు అవసరమైన ఒక జత షూస్‌ను అందజే శారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలువురు వర్షం వ్యక్తం చేశారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థుల్ని గెలిపించడమే మా ప్రధాన లక్ష్యం..

**● బొల్ల, శివశంకర్ కందగట్ల స్వామి ● ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను గెలిపించే బాధ్యత మనందరిపై ఉంది.. గడ్డం జగన్నాథం.. ● మహారాష్ట్రలోని ఐదు లక్షల తెలుగు ఓట్లు. మన పద్మశాలి అభ్యర్థులకే.. పాండురంగం అవ్వారి ● దేశంలోని పద్మశాలీలకు రాజకీయ భవిష్యత్తు కల్పించే త్రిమూర్తులకు వందనాలు.. వనం దుష్యంతల.... ● పద్మశాలిల రాజకీయ భవిష్యత్తు కోసం బొల్ల, కందగట్ల వ్యూహరచనకు. మనమంతా భాగస్వామ్యం అవుదాం.. బొమ్మ అమరేందర్ ● రాజకీయ విభాగం ఆధ్వర్యంలో మహిళలకు పదవుల బాధ్యతలు**

**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర సోలాపూర్ మరాఠా ఎన్నికల్లో ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా, తెలంగాణ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లి వారి గెలుపుకు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించుకుందామని అఖిలభారత రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బోల్ల శివశంకర్, జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. బుధవారం అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం,తెలంగాణ ప్రాంత రాష్ట్ర రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక ఆధ్వర్యంలో నారాయణగూడ పద్మశాలి భవన్ రాజమోహాళ్ళ లో మహారాష్ట్ర సోలాపూర్ ఎన్నికల ప్రచార కార్యాచరణ సన్నాహక సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం,మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతల, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగం తో పాటు సంఘ నేతలు పాల్గొన్నారు ఈ సందర్భంగా బొల్ల శివ శంకర్ కందగట్ల స్వామి లు మాట్లాడుతూ మహారాష్ట్ర సోలాపూర్ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల నుండి మన పద్మశాలి చేనేత బిడ్డలకు పార్టీల టికెట్లు కేటాయించరని పేర్కొన్నారు మహారాష్ట్ర సోలాపూర్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా దేవేందర్ కోటే జాల్న నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కైలాష్ గోరంట్యల్, సోలాపూర్ నార్త్ నియోజకవర్గ%శీ% నుండి, ఎన్సిపి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా మహేష్ కోటే లకు టికెట్లు కేటాయించడం జరిగిందన్నారు ఈ ముగ్గురి అభ్యర్థుల విజయం కోసం తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లి వారి గెలుపు కోసం విస్తృత ప్రచారం చేయనున్నామని వారు తెలిపారు,. మహారాష్ట్ర ప్రాంతంలో వందల సంవత్సరాలుగా నివాసం ఉంటున్న మన తెలుగు మాట్లాడే తెలంగాణ బిడ్డలు బతుకుతెరువు కోసం మహారాష్ట్ర సోలాపూర్ ప్రాంతాలకు తరలివెళ్లి అక్కడ స్థిరపడ్డారని పేర్కొన్నారు, స్థిరపడ్డ పద్మశాలి బిడ్డలకు ప్రధాన పార్టీలు టికెట్ కేటాయించారన్నారు. టికెట్లు పొందిన మన పద్మశాలి బిడ్డలను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వారు పేర్కొన్నారు. అఖిలభారత రాజకీయ విభాగ%శీ% ఆధ్వర్యంలో భారతదేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి, చేనేత పద్మశాలి బిడ్డలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు సాధించుకునే విధంగా ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని ఇందులో భాగంగా దేశవ్యాప్త పర్యటన చేయనున్నామని వారు పేర్కొన్నారు. ఎంపీ ఎమ్మెల్యే లతో పాటు స్థానిక సంస్థల్లో కూడా పద్మశాలీలకు ఎక్కువ సీట్లు కేటాయించే విధంగా రాజకీయ లాబింగ్ చేసి పద్మశాలి బిడ్డలకు ఎక్కువ సీట్లు వచ్చేందుకు కృషి చేయనున్నమని వారు పేర్కొన్నారు అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. గడ్డం జగన్నాథం మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో మన అభ్యర్థుల్ని గెలిపించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు ముగ్గురికి ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను గెలిపించు కుందామని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పర్యటన చేసి పద్మశాలీల రాజకీయ భవిష్యత్తుకు పునాది చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ యువజన విభాగం ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ మాట్లాడుతూ. మరాఠా సోలాపూర్ ఎన్నికల్లో మన చేనేత బిడ్డలని గెలిపించుకుని మన పద్మశాలీల ఐక్యతను చాటుదామని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్రలో దాదాపు 5 లక్షల పైగా మన పద్మశాలి కుల








బంధువులు వలస వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని. సోలాపూర్ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో మన పద్మశాలి కులస్తులను గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగం మాట్లాడుతూ.. మహారాష్ట్ర ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులను గెలిపించు కునేందుకు ఇంజనీరింగ్ విభాగం తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. మూడు నియోజకవర్గాల్లో ఇంజనీరింగ్ విభాగం వారి గెలుపు కోసం ప్రచార నిర్వహణతో పాటు. మహారాష్ట్రలోని ఇంజనీరింగ్ విభాగాలన్నిటిని కలుపుకొని వారి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. వనం దుష్యంతల మాట్లాడుతూ మహారాష్ట్రలోని ముగ్గుల అభ్యర్థుల గెలుపు కోసం మహిళా శక్తి సమిష్టి కృషి చేస్తుందని, వారి గెలిపి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలి వెళ్ళనున్నామని, మూడు నియోజకవర్గాలలో మహిళలంతా ఇంటింటికి ప్రచారం నిర్వహించి ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను గెలిపించుకొని మా మహిళా శక్తి సత్తా చాటుతామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ. మహారాష్ట్ర సోలాపూర్ నియోజకవర్గలలో లక్షలాదిమంది తెలంగాణ నుంచి వలస వెళ్లిన ఓట్ల కీలకమని మన పద్మశాలీల కేటాయించిన ముగ్గురు అభ్యర్థులను గెలిపించుకునేందుకు మన తెలుగు ఓట్లన్నీ మనకే వేసే విధంగా ఒక వ్యూహ రచణతో ప్రచారం నిర్వహించి ఆ ముగ్గురు అభ్యర్థులను గెలిపించుకుందామని వారు పేర్కొన్నారు దేశవ్యాప్తంగా పద్మశాలి బిడ్డలను గెలిపించుకునేందుకు ఓ కార్యాచరణతో పద్మశాలి పెద్దలు బొల్ల శివశంకర్ కందగట్ల స్వామి, అడుగుజాడల్లో యావత్ పద్మశాలి సంఘ నేతలు నడవాలని, వారి అకుంఠిత వ్యూహరచనకు మనమందరం భాగస్వామ్యం కావాలని వారి అడుగుజాడల్లో నడిచి అభ్యర్థుల గెలుపుకు మనమంతా నాంది పలకాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘంలో విస్తృత సేవలందిస్తున్న మహిళా మణులకు, సోదరులకు బోల్ల శివ శంకర్ కందగట్ల స్వామి, మనం దుశ్యాంతల, మాచర్ల రామచందర్, బొమ్మ ప్రవల్లిక ల చేతుల మీదుగా, అఖిలభారత రాజకీయ విభాగ ఉపాధ్యక్షులుగా బిళ్ళ దీపిక, చిలుకూరి మాధవి, కొక్కుల విజయలక్ష్మి, కార్యదర్శిగా భోగ నీరజ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఉపాధ్యక్షులుగా కర్నాటి మాధవి, గుజ్జ శ్రీకాంత్, కార్యదర్శిగా శారద వైద్యం, చింత కింది అనురాధ, , గురుకొండ రమాదేవి, సంయుక్త కార్యదర్శిగా, కోట రాజేష్ , జాయింట్ సెక్రెటరీగా బండారి రోజాలకు నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, కోశాధికారి కొక్కుల దేవేందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జేల్లా మార్కండేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుర్రం శ్రవణ్, రాష్ట్ర కార్యదర్శి జిల్లా నరేందర్ రాష్ట్ర యువజన అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు, చిన్ని రాకేష్, అఖిలభారత మహిళ ఉపాధ్యక్షురాలు బండారు లక్ష్మి , కుసుమ మీన విద్య నవ్య, కోడే శ్రీనివాసరాజ, దయ, విజయ్, ఎంపీ దాస్, తోపాటు యువజన నాయకులు మహిళా మణులు పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి ఇంటికి సమగ్ర సర్వే: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య


**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్యుమరేషన్ బ్లాకుల ప్రకారం జిల్లాలోని ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఎన్యుమరేటర్లను ఆదేశించినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రారంభమైన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్ ను సర్వేకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం సంబంధిత ఇంటికి సర్వే పూర్తి చేసినట్లు వేసిన స్టిక్కర్ను కలెక్టర్ పరిశీలించారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్ కు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే కోసం ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు సమగ్ర వివరాలను ప్రజలు తెలియజేయాలని, ఆధార్ కార్డ్,పాస్ బుక్, రేషన్ కార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వీటిని అందుబాటులో ఉంచినప్పుడు ఎన్యుమరేటర్లకు సర్వేలో వివరాలు తెలియ జేయవచ్చున్నారు. జిల్లాలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వేను చేపట్టేందుకు ఎన్యుమరేటర్లను, సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్యుమరేషన్ బ్లాక్ ల ప్రకారం సర్వే సాగుతుందన్నారు. ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ ను నియమించినట్లు చెప్పారు. 10 ఎన్యూమరేషన్ బ్లాక్ లకు ఒక సూపర్వైజర్ ను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో 1917 ఎన్నిమరేషన్ బ్లాక్ లు ఉన్నాయని, సూపర్వైజర్లు 260మందిని నియమించినట్లు తెలిపారు. రిజర్వు సిబ్బందిని కూడా అందుబాటులో ఉండే విధంగా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే చేసేందుకు ఎన్యుమరేటర్లుగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమిఁచినట్లు చెప్పారు. ఎన్యుమారేటర్లకు సర్వే కి సంబంధించిన మార్గదర్శకాలపై జిల్లా, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు . సర్వేను రెండు విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటగా గుర్తించబడిన ఇళ్ల ప్రకారం ఎన్యూమరేషన్ బ్లాక్ ప్రకారం ప్రతి ఇంటికి సర్వే అనంతరం స్టిక్కర్ ను వేస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో ప్రతి ఇంటిని సర్వే చేస్తారని పేర్కొన్నారు. సర్వేకు ప్రతి కుటుంబం సహకరించాలని, సమగ్ర వివరాలను అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఎక్కడైనా సర్వే మిస్ అయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగత్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు

**- సిఐ సాయి రమణ ,ఎస్ఐ రఘుపతి, సైనిక ప్రిన్సిపాల్ సురేందర్**



**నర్సంపేట, నవంబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం లో ఖానాపూర్ మండలం అశోక్ నగర్ సైనిక్ స్కూల్లో విద్యార్థులకు ప్రిన్సిపల్ గట్ల సురేందర్ అధ్యక్షతన డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్లపై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దుగ్గొండి సిఐ సాయి రమణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత రిలాక్సేషన్ కోసం సిగరెట్తో మొదలై గంజాయి మరియు ఇతర డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని దాని ద్వారా వారి ఆరోగ్యం పాడవడమే కాకుండా ఆ దురలవాట్ల నుండి బయటపడలేకపోతున్నారని తెలిపారు. రిలాక్సేషన్ కోసం యోగా, మెడిటేషన్, కబడ్డీ, వాలీబాల్ , బ్యాడ్మింటన్ తదితర ఆటలపై దృష్టి పెడితే ఆరోగ్యంతో పాటు మానసికం గా బాగుంటారని సూచించారు. అదేవిధంగా మొబైల్ ఫోన్ వినియోగం వలన దొంగను స్వయంగా మనమే ఇంటికి ఆహ్వానిస్తున్నామని ఎన్నో ఉదాహరణల ద్వారా వివరించడం జరిగింది. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా సైట్ల ద్వారా ఎన్నో మోసాలకు గురవడంతో పాటు వివిధ రకాల కేసులు మరియు కోర్టులకు హాజరవుతూ యువత కెరియర్ని పాడు చేసుకుంటున్నారని సూచించారు. ఈ విధమైన మోసాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసినట్లయితే పరిష్కారాలు దొరుకుతాయని తెలియజేశారు. విద్యార్థులందరు కెరియర్ పైన దృష్టి పెట్టి వ్యక్తిగతంగా ఎవరికి వారు క్రమశిక్షణగా తయారవుతే ఇలాంటి మోసాలకు చిక్కకుండా ఉండడంతో పాటు దేశ రక్షణలో భాగస్వాములు అవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎస్సై రఘుపతి, సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస స్వామి ఇతర పోలీస్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది అని తెలియజేశారు.

# పెద్దమ్మతల్లి దీవెనలతో నియోజకవర్గం అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్లపల్లి, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ నవంబర్ 6):** మండల కేంద్రంలో. నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముదిరాజ్ కులస్తులు అందరూ ఏకమై ఆలయ నిర్మాణం పూర్తిచేసి భక్తిశ్రద్ధలతో ఆలయాన్ని ప్రత్యేక ఆకర్షణీయంగా ముస్తాబు చేసి నేడు విగ్రహ ప్రతిష్టాపన చేయడం చాలా ఆనందంగా ఉందని పెద్దమ్మ తల్లి ఆలయంలో కులాలకు అతీతంగా. ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకోవాలని ఆ పెద్దమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో నిత్యం పూజలు జరిగే విధంగా ధూప దీప నైవేద్యాలకు కృషి చేస్తానని. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, జిల్లా నాయకులు క్యాతరాజు సాంబ మూర్తి, తక్కలపల్లి రాజు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, ఏలేటి శివారెడ్డి మలసాని రాజేశ్వరరావు, పోల్నేని లింగారావు, కందుల సమ్మయ్య ముదిరాజ్, రావిశెట్టి రమేష్, నీరటి మహేందర్, వనం ఓదెలు, చెక్క బాబురావు, దేవునూరి నరేష్, తిరుపతి, భక్తులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు .

# విద్యార్థులు మత్తు వ్యసనాలకు బానిస కావద్దు: ఎస్సై 2 షాఖిన్



**చిట్యాల, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు మత్తు పదార్థాలు బానిసైతే జీవితాలు సర్వ నాశనం అయితాయని చిట్యాల సెకండ్ ఎస్సై ఎండి షాఖిన్ అన్నారు చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన మాదకద్రవ్యాల నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రెండో ఎస్సై షాఖిన్ సైకియాట్రిస్ట్ రాము ఎన్ ఎస్ ఎస్ సి యుగంధర్. ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. డ్రగ్స్ కు దూరంగా ఉండి విలువలతో కూడిన జీవితాన్ని నిర్మించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఆధారం విద్యార్థుల అభివృద్ధి దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో నివేది ఏ స్థితిలోనైనా డ్రగ్స్ కు పొరపాటున కూడా అటువైపు వెళ్ళకూడదు అని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లింగన్న లెక్చలర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# యాదవుల ఐక్యతకు సదర్ వేడుక చిహ్నంగా నిలుస్తుంది

● వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య









**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** యాదవుల ఐక్యతకు, సంఘటిత శక్తికి సదర్ వేడుక చిహ్నంగా నిలుస్తుందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. బుధవారం సాయంత్రం హనుమకొండలోని ఆర్టీస డిపో ఎదుట నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. 70, 80 సంవత్సరాల నుంచి సదర్‌ణు యాదవులు ఎంతో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదర్ పండుగను అధికారికంగా గుర్తిస్తూ జీఓ జారీ చేసారన్నారు. ఈ సదర్‌ను అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. మొదటిసారి వరంగల్ లో ఈసదర్ ఉత్సవాలు జరుపుకోవడం, అందులో పాల్గొనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకుందాం అన్నారు. శ్రీ కృష్ణుని వారసులైన యాదవులు దీపావళి పండుగ తర్వాత ప్రతి సంవత్సరం ఈ సదర్ ను ఎంతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. సదర్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే దున్నపోతుల విన్యాసాలను చూసేందుకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున వస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య ని నిర్వహకులు శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, బంక సంపత్ యాదవ్, కార్పొరేటర్ లు జక్కుల రమదేవి– రవి యాదవ్, బంక అశోక్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు బంక సరళ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**జగిత్యాల, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుగ్గారం మండలం లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన 25 మంది లబ్దిదారులకు 25 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ చెక్కులను, 7లక్షల 61వేల 5వందల రూపాయల విలువ గల 30 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, మండలనాయకులతో కలసి ప్రారంభించి రైతులకు ఎటువంటిఇబ్బందులుకలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక త్రోవ కొరకు సర్వేకు వచ్చిన ఎమ్మార్వో

- సమస్యను త్వరగా పరిష్కరించాలని విన్నవించుకున్న కులస్తులు



**రామడుగు, నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాలరావుపేట బేడ బుడగ జంగం (ఎస్సీ) కులానికి ఉన్న స్మశాన వాటికకు వెళ్లడానికి దారి లేక ఎమ్మెల్యేకు విన్నవించుకోగా సమస్యను ఎమ్మెల్యే స్పందించి రెవెన్యూ అధికారులకు సూచించారు. బుడిగ జంగం కులస్తులు దహన సంస్కారాలు సంబంధిత వీడియో ఫోటోలను జిల్లా రెవెన్యూ అధికారులకు పంపగా అధికారులు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించగా బుధవారం ఎమ్మార్వో వెంకటలక్ష్మి మోక మీదకి వచ్చి సర్వే చేశారు. దహన సంస్కారాలు చేసుకోవడానికి నానా అవస్థలు పడుతున్నామని సంబంధిత కులస్తులు ఎమ్మార్వోకు విన్నవించగా సంబంధిత రిపోర్టును పై అధికారులకు పంపుతామని ఎమ్మార్వో బదులిచ్చారు.

## గుడి ప్రాంగణంలో మందుబాబులకు అడ్డగా మారింది

**రామడుగు,నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాల్ రావుపేట గ్రామంలోని నల్ల పోచమ్మ గుడి ప్రాంగణంలో నిత్యం మందు బాబులు సిట్టింగ్ వేసి వీరంగం సృష్టిస్తున్నారని ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆరోపిస్తున్నారు. పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో మందు తాగడం సరికాదని అన్నరు. మరల ఇదే పునరావృతం ఐతే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని అన్నారు.



# సదర్ పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం యాదవులకు ప్రభుత్వం ఇచ్చిన కానుక









**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదవులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సదర్ పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం యాదవులకు ఇచ్చిన కనుక భావిస్తామని, మా యాదవుల ఐక్యతకు ఇది నిదర్శనం అని ఎంపీ మందాడి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం హనుమకొండలోని ఆర్టీసీ డిపో ఎదుట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఏ బి వై ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బంక సంపత్ అధ్యక్షతన నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ మందాడి అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, తోటాకుల అజయ్ యాదవ్, లడ్డు యాదవ్, మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, మాజీ చైర్మన్ రాజయ్య యాదవ్ తో పాటు రాష్ట్ర, జిల్లా కుల బాంధవులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన జరిగిన సదర్ పండుగ సభలో ఇచ్చిన హామీ మేరకు యాదవుల హక్కు అయిన సదర్ పండుగను అధికారికంగా నిర్వహిస్తామని ఇచ్చిన హామీని, నిలబెట్టుకొని ప్రభుత్వం జీవో జారీ చేయడం, ఈరోజు అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఇదే సంఘటితంగా, ఐక్యంగా ముందుకు సాగాలని, తద్వారా చిన్న సభలో కానీ, పెద్ద సభలో కానీ యాదవుల పాత్ర కీలకంగా మారబోతుందన్నారు. వరంగల్ లో ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన యాదవ కుల బాంధవులకు పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నట్లు అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, కుల బాంధవులను ఘనంగా సన్మానించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, యాదవ్ రాష్ట్ర, జిల్లా నాయకులు మహేందర్ యాదవ్, సతీష్ యాదవ్, రవీందర్ యాదవ్, రాజు యాదవ్, అశోక్ యాదవ్, రజిత శ్రీనివాస్, కవిత, ఉమా దామోదర్, రవి, శివరాజ్ యాదవ్, రమణ ప్రకాష్, మధుసూదన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో చేప పిల్లల పంపిణీ: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...





**హుజురాబాద్, నవంబర్ 06 (పిసిడబ్ల్యు న్యూస్):** హుజురాబాద్‌లో మొత్తం 283 చెరువులు ఉన్నాయి. నాడు కేసీఆర్ నాయకత్వంలో 60 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా, కేవలం 26 లక్షల చేప పిల్లల పంపిణీకి పరిమితం కావడం ఆందోళనకరం. గత సంవత్సరం అబాది జమ్మికుంట గుండ్ల చెరువులో 1,09,000 చేప పిల్లలను వదిలాం. కానీ ఈ ఏడాది 54,000 చేప పిల్లలకే పరిమితం చేయడం చాలా బాధాకరం. ఈ కాంగ్రెస్ చేప పిల్లల పెంపకంలో తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఎదురైంది.

## కరీంనగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి



**కరీంనగర్ టౌన్, నవంబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల ప్రకారం జగిత్యాల వైపు వెళ్తున్న లారీని వెనక నుంచి బైకు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో కథలాపూర్ తాండ్రియ్యాలకు చెందిన నాగరాజు గాయపడగా.. 108 లో కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతిచెందినవారు చల్లూర్ కు చెందిన శ్రీహస్, మరోవ్యక్తి కొత్తపల్లికి చెందిన వారుగా స్థానికులు గుర్తించారు.